విభూది పూసి బంగారం చోరీ

నవతెలంగాణ-భిక్కనూర్

నుదుటిన విభూతి పూసి బంగారం చోరీ చేసిన ఘటన మండలంలోని జంగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగంపల్లి గ్రామానికి చెందిన రాజు, దుర్గప్రసాద్ బస్టాప్ వద్ద బస్ కోసం వేచి చూస్తుండగా కారులో బాబా వేషంలో వచ్చిన వ్యక్తి నుదుటిన విభూది పూయగా మైకంలోకి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు చేతికి, మెడలో ఉన్న 12 గ్రాముల బంగారాన్ని బాబా వేశంలో ఉన్న వ్యక్తికి ఇచ్చేశారు. తిరిగి ఇంటికి వెళ్లి మైకం నుండి మేలుకోగానే చేతికి, మెడలో ఉంగరాలు, బంగారు చైను లేకపోవడంతో విభూది పూసి బంగారం చోరి చేసినట్లు గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నట్టు, త్వరలోనే నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయనున్నట్టు ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.

డ్యూయల్ డెస్క్‌లు పంపిణీ



నవతెలంగాణ-జుక్కల్

ప్రవాస భారతీయుడు ఏనుగు దయానందరెడ్డి జుక్కల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు సామాజిక సేవలో భాగంగా శుక్రవారం 50 డ్యుయల్ డెస్క్‌లు, వాలీబాల్, నెట్‌ను పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం పంపిణీ చేశారని ప్రధాన ఉపాధ్యాయుడు బస్వంత్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగు దయానందరెడ్డి మాట్లాడుతూ.. తమ వంతుగా పేద విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ నిజామాబాద్ సెక్రెటరీ సీతయ్య, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు విఠల్‌రెడ్డి, సాయిలు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక సర్పంచ్ రాములు, పాఠశాల చైర్మెన్, జుక్కల్ మాజీ సర్పంచ్, హెచ్ఎం బస్వంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల నిధులు స్వాహా..

- రూ.37 లక్షల నిధులు స్వాహా చేసిన వీవోఏ
- బహిరంగ విచారణలో వెల్లడి
- అధికారుల నిర్లక్ష్యమే అంటున్న మహిళలు

నవతెలంగాణ-తాడ్వాయి

నెలనెలా పొదుపులు చేసుకుని స్వయం ఉపాధి పొందుదామన్న మహిళలకు నిరాశే మిగులుతోంది. మహిళల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న ఓ వీవోఏ అందిన కాడికి దోచుకున్నారు. గ్రామ సంఘాలలోని మహిళలు తీసుకుంటున్న బ్యాంకు రుణాలలో, మహిళా సంఘంలో తీసుకున్న రుణాలలో వీవోఏలు భారీ అక్రమాలకు పాల్పడుతున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడ మహిళా సంఘాలలో రూ.37 లక్షల నిధులు స్వాహా అయిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.



నందివాడలో బహిరంగ విచారణ నిర్వహిస్తున్న ఐకేపీ పీడీ సాయన్న

మండలంలోని నందివాడ గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం ఐకేపీ పీడీ సాయన్న బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ విచారణలో గ్రామ సంఘాలలో వీవోఏగా విధులు నిర్వహిస్తున్న తాటిపాముల బాబాగౌడ్ రూ.37 లక్షలు స్వాహా చేసినట్లు అధికారులు తేల్చారు. పక్కా ప్రణాళికతో చాకచక్యంగా అధికారులకు చిక్కకుండా వీవోఏ నిధుల స్వాహాకు పాల్పడ్డాడు. అమ్మ పద్మ, చిన్నమ్మ సిద్దవ్వ, భార్య జ్యోతి, తన బ్యాంక్ అకౌంట్లోకి మహిళా సంఘాల డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేశారు. మహిళలు తీసుకున్న రుణాలలో తాను అనుకున్నంత డబ్బును తన తల్లి, చిన్నమ్మ భార్య, తన పేరుపై ఉన్న బ్యాంక్ అకౌంట్లోకి డబ్బులు పక్కాగా మళ్లించాడు. తల్లి అకౌంట్లోకి రూ.5.92 లక్షలు, చిన్నమ్మ సిద్దవ అకౌంట్లోకి రూ.30వేలు, భార్య జ్యోతి అకౌంట్లోకి 9.85 లక్షలు, వీవోఏ అకౌంట్లోకి రూ.లక్ష ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. ఒక్కో సభ్యురాలు అకౌంట్ నుంచి రూ.30 వేల నుంచి రూ.1.10 లక్షల వరకు నిధులు మళ్లించడంపై అధికారులు నివ్వెర పోయారు. అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీన వైఖరి వల్లే భారీ మొత్తంలో నిధులు పక్కదారి పట్టాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహిళా సంఘాల రుణాలు పక్కదారి పట్టకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం కోసమే సీసీలను, ఏపీఎంలను నియమించింది. కానీ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం కారణంగానే నిధులు స్వాహా అయ్యాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

బ్యాంకు రుణాలలో రూ.30.83లక్షల నిధులు పక్కదారి..

మహిళలు వివిధ అవసరాల కోసం బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలలో వీవోఏ బాబాగౌడ్ పక్కా ప్రణాళికతో రూ.30.83 స్వాహా చేశారు. సభ్యురాలు బ్యాంకులో తీసుకున్న రుణాలను వాయిదాల పద్ధతిలో బ్యాంకులోనే జమ చేయాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా బాబా గౌడ్ తన ఇష్టానుసారంగా మహిళల నుంచి నగదును తీసుకొని బ్యాంకులో జమ చేయకుండా తన సొంతానికి వాడుకున్నారు. తన స్వంతానికి వాడుకున్న డబ్బులను సైతం సంఘ సభ్యులతో బ్యాంకులలో వాయిదాలు రూపంలో కట్టించాడు.

శ్రీనిధి రుణాలలో రూ 6.73 లక్షల స్వాహా..

మహిళలు తమ అత్యవసరాలకు తీసుకున్న శ్రీనిధి రుణాలలో సైతం బాబాగౌడ్ రూ.6.73 లక్షల నిధుల స్వాహాకు పాల్పడ్డాడు. పక్కా స్కెచ్‌తో ఒక్కో మహిళ సభ్యురాలు నుంచి పక్కాగా రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పక్కదారి పట్టించాడు. బ్యాంకులో రూ.50 వేలు చెల్లించాల్సి ఉండగా బాబాగౌడ్ రూ.60 వేలు కట్టించుకున్నాడు.

గ్రామంలో 10 రోజులపాటు విచారణ..

బాబాగౌడ్ అక్రమాలపై డీపీఎం రవీందర్‌రావు 10 రోజులపాటు గ్రామంలో విచారణ నిర్వహించారు. ప్రతి గ్రూప్ సంఘంలో పుస్తకాలను పరిశీలించి ఇంటింటికి వెళ్లి సభ్యురాలు నుంచి వివరాలు సేకరించారు. బ్యాంకు లావాదేవీలు సేకరించి జరిగిన అవకతవకలను వెలికి తీశారు.

సీసీ సాయిబాబా సస్పెండ్..

ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పీడీ సాయన్న హెచ్చరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీసీ సాయిబాబాను సస్పెండ్ చేస్తున్నట్లు పీడీ సాయన్న వెల్లడించారు. ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా పుస్తకాలను పరిశీలించాల్సిన సీసీ పుస్తకాలను పరిశీలించకపోవడంతోనే నిధులు పక్కదారి పట్టినట్లు పీడీ తేల్చారు. వీవోఏ బాబాగౌడ్‌ను సస్పెండ్ చేశారు. ఏపీఎంకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

నిధుల రికవరీకి చర్యలు..

స్వాహా అయిన రూ.37 లక్షల నిధుల రికవరీకి చర్యలు తీసుకుంటున్నట్లు పీడీ సాయన్న వివరించారు. ఈ డబ్బులను 6 నెలల వాయిదాతో చెల్లించాలని బాబాగౌడ్‌ను పీడీ ఆదేశించారు. రెండు నెలలకు ఒక వాయిదా పద్ధతిలో డబ్బులను పూర్తిస్థాయిలో చెల్లిస్తానని బాబాగౌడ్ ఒప్పందం చేసుకున్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్, ఏపీడీ, వీడీసీ సభ్యులు, ఏపీఎంలతో ఒప్పంద పత్రం రాయించారు. కార్యక్రమంలో ఏపీడీ శివకృష్ణ, డీపీఎం రవీందర్‌రావు, సర్పంచ్ తాటిపాముల స్వాతి వినోద్‌గౌడ్, ఎంపీటీసీ లింగవ్వ సాయిలు, ఏపీఎం రవీందర్, సీసీలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



విచారణ సభకు హాజరైన గ్రామస్తులు

లంచం ఇస్తేనే పంట రుణం

- మేనేజర్‌పై పోలీసులకు ఫిర్యాదు
- బ్యాంకు ముందు రైతుల ఆందోళన
- లంచం డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్



బ్యాంక్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

నవతెలంగాణ-లింగంపేట్

పంట రుణాలు ఇవ్వడంలో మేనేజర్ లంచం తీసుకుంటున్నారని ఆరోపిస్తూ ఆయా గ్రామాలకు చెందిన పలు రైతులు లింగంపేట్ మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ముందు శుక్రవారం ఆందోళన చేపట్టారు. నెలల తరబడి పంట రుణాల కోసం బ్యాంకు చుట్టూ తిరిగినా బ్యాంకు మేనేజర్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులోని బ్రోకర్లను దళారులను ఆశ్రయిస్తే ఒక్కరోజులోనే పంట రుణం రైతుల ఖాతాలో జమ చేస్తున్నారని మేనేజర్ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజువారీగా పంట రుణాల కోసం మేనేజర్‌ను కలిస్తే సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. అదే బ్రోకర్లను, దళారులను తీసుకొని వెళ్ళిన వారికి ఒక్కరోజులోనే రుణాలు ఎలా ఇస్తున్నారని మేనేజర్‌ను కోమటిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు లింగంపేట్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ వద్దకు వచ్చి బ్యాంకు మేనేజర్‌ను నిలదీశారు. దీనిపై మేనేజర్ 'తాను లంచం తీసుకోలేదు' అని సమాధానమిచ్చారు. ఎవరికి లంచం ఇచ్చారో వారిని అడగాలన్నారు. పలువురు రైతులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లంచం తీసుకున్న మేనేజర్‌పై, బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలని, తీసుకున్న లంచం డబ్బులు ఇప్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐని వివరణ అడగగా ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, విచారణ చేపడతామని ఆయన అన్నారు.

గుడిసె దగ్ధం

- రూ.5లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో పడమటి నగేష్ పంచాయతీ కార్మికుడి నివాసపు పూరి గుడిసె శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో రూ.5లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. బాధితుడి వివరాల ప్రకారం.. మధ్యాహ్న సమయంలో పూరి గుడిసె నుంచి మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో దుస్తులు, వంట సామాగ్రి, బియ్యం, రూ.50వేల నగదు, 3 తులాల బంగారం, తులం వెండి తదితర వస్తువులు కాలి బూడిద అయ్యాయని తెలిపారు. బాన్సువాడ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందివ్వడంతో హుటాహుటినా ఫైరింజన్ ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేసినప్పటికీ ఇంటిలోని ఏ ఒక్క సామగ్రి, వస్తువు తమకు దక్కలేదని రోధిస్తూ తెలిపారు.



కాలిపోయిన వస్తువులు

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సస్యశ్యామలం

- బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, రాష్ట్రం సుభిక్షంగా మారిందని బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నచిన్న గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మహారాష్ట్రలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆదరించాలని కోరారు. విపక్షాల మోసపూరిత మాటలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, సర్పంచ్ ఉమా, జడ్పీటీసీ లక్ష్మీ, డీసీసీబీ డైరెక్టర్లు శరత్, గంగారెడ్డి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుద్దె రాజేశ్వర్, సుదర్శన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

అధికారులను నిలదీసిన ఎంఐఎం నాయకులు..

బోధన్ పట్టణంలో శుక్రవారం అధికారులు నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు అధికారులను నిలదీశారు. పట్టణంలో ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయ లేదని పట్టణ ప్రగతి ఎలా నిర్వహిస్తున్నారని నిలదీశారు. మైనారిటీ శ్మశాన వాటికలకు నిధులు మంజూరు చేసినా ఎలాంటి పనులు చేపట్టలేదని, మైనారిటీలను పట్టించుకోవడం లేదని నిలదీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పద్మావతి, ఆర్డీఓ రాజేశ్వర్, కమిషనర్ ఖమర్ ఆహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ డౌన్

- కుల, ఆదాయ పత్రాల జారీలో ఆలస్యం
- గడువు ముగియనుందని లబ్దిదారుల ఆందోళన

నవతెలంగాణ-రామారెడ్డి

చేతివృత్తులు, కులవృత్తుల వారిని ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేయాలని నిర్ణయించగా, దరఖాస్తులు చేసుకునేవారు, దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను జతపరచవలసి ఉండగా.. వాటిని పొందేందుకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీసేవ కేంద్రాల్లో, తహసీల్దార్ కార్యాలయంలో సర్వర్ ఎర్రర్ రావటం, డౌన్ కావడంతో ధ్రువీకరణ పత్రాలు అందించడంలో ఆలస్యం అవుతోంది. దరఖాస్తుకు 20వ తేదీన గడువు ముగియనున్నందున దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం దరఖాస్తు చేసే గడువును పెంచాలని లబ్దిదారులు కోరుతున్నారు.



భీంగల్ అభివృద్ధి, సంక్షేమానికి

రూ.250 కోట్లు ఖర్చు చేశాం

- పట్టణ ప్రగతితో మున్సిపాలిటీలకు మహర్దశ
- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్

బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పట్టణ అభివృద్ధికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత చొరవతో ఇప్పటి వరకు ంరూ.250 కోట్లు ఖర్చు చేశామని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం భీంగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మెరిడియన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. 15 వేల జనాభా కలిగిన భీంగల్‌ను మున్సిపాలిటీగా మార్చేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత చొరవతో ఇతర ప్రాంతాలకంటే ఒకింత ఎక్కువగానే నిధులను మంజూరు చేయించానని తెలిపారు. ఇప్పటికి భీంగల్‌కు రూ.250 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పనులకు ఖర్చు చేశామన్నారు. కానీ ఆనాడు సమైఖ్య పాలనలో భీంగల్ పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ నేడు భీంగల్ పట్టణం అభివృద్ధి అద్దంలా ప్రజలకు కనబడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి చేపట్టిన పట్టణ ప్రగతి మున్సిపాలిటీలకు మహర్దశగా మారాయన్నారు.



మహిళా కార్మికులకు చీరలను అందజేస్తున్న మంత్రి

సఫాయి అన్న సలాం నీకు..

మున్సిపాలిటీలలో ప్రతి నిత్యం ఉదయం నుంచి పనిచేస్తూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు మంత్రి సలాం అంటూ సభాముఖంగా వందనాలు తెలియజేశారు. ఉత్తమ సేవలు అందించినందుకు గానూ మహిళ కార్మికులను సన్మానించి చీరలను అందజేశారు.

పంచాయతీ హోదాతో గిరిజనులకు పాలనాధికారం..

తండాలకు పంచాయతీ హోదాతో గిరిజనులకు పాలనాధికారం అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రూ.20 లక్షల నిధులతో సంతోష్‌నగర్ జీపీ, సుదర్శన్‌నగర్ జీపీ నూతన భవనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అడవి బిడ్డలైన గిరిజనులకు పాలనాధికారం అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ 500 మంది జనాభా కలిగిన తాండాలను జీపీలుగా మార్చి ప్రతి జీపీకి డబుల్ రోడ్లు వేయించాడన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా బంజారుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు. 100 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, అధునాతన సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని కూడ అందిస్తున్నామని అలాగే ఆరుశాతం ఉన్న రిజర్వేషన్‌ను జనాభా ప్రాతిపదికన 10 శాతానికి పెంచడంతో ఉద్యోగ అవగ ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చామని తెలియజేశారు. అంతకుముందు బంజారా మహిళల మంత్రితో కలిసి తమ సాంప్రదాయ నృత్యం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, డీసీవో సింహాచలం, మున్సిపల్ చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్, ఇంచార్జి కమిషనర్ రాజేందర్, జెడ్పీటీసీ చౌటపల్లి రవి, ఎంపీపీ ఆర్మూర్ మహేష్, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు దొనకంటి నర్సయ్య మల్లెల లక్ష్మణ్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-దోమకొండ

ప్రభుత్వ భూములు, ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌తో పాటు రోడ్డును కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కాను గంటి శారద, జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రభుత్వం భూమిని సర్వే చేసి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆర్అండ్‌బీ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నారని వారికి నోటీసులు అందజేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యేలా చూడాలని సర్పంచ్‌లు కోరారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ

కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాపురెడ్డి, సొసైటీ చైర్మన్‌లు నాగరాజు రెడ్డి, తిరుపతి గౌడ్, ఎంపీడీఓ చిన్నారెడ్డి, ఏపీవో తిరుపతి, తహశీల్దార్ కౌశిక, ఏఇ పవన్, ఇరిగేషన్ డిఈ అర్చన, ఆర్అండ్‌బి డీఈ శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ మోటర్ రివైండిగ్ మెకానిక్స్ సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రికల్ మోటార్, రివైండింగ్ మెకానిక్స్ అసోసియేషన్ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల ఆధ్వర్యంలో కామారెడ్డి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రాజకృష్ణ, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు చంద్రరమౌళి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రికల్ మోటార్ రివైండింగ్ మెకానిక్‌లు గత 50 సంవత్సరాలుగా మున్సిపల్ ఇండస్ట్రీస్, అగ్రికల్చర్, అపార్ట్మెంట్ మోటర్లు సమయ నిమిత్తం లేకుండా సకాలంలో మోటార్స్ రిపేరు చేసి ఇస్తున్నామని, తాము కూడా వ్యవసాయదారుల తర్వాత వ్యవసాయం మీద ఆధారపడి బతికేవాళ్ళమని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెకానిక్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100శాతం సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్ట రమేష్, జిల్లా క్యాషియర్ సంజీవరెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ లు సాయిబాబా, ముకిమ్, నిజామాబాద్ అర్బన్ అధ్యక్షులు నాగరాజు, రాజు, మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు.

భూమిలేదని బుకాయిస్తే...

మీ ఆక్రమిత భూముల లెక్కలు తీస్తాం..

- పేదల జోలికొస్తే ఖబడ్దార్
- ప్రతిపక్ష పార్టీలు చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- భూపోరాట కేంద్రాలు సందర్శించి భరోసానివ్వాలి
- 24న ప్రజాసంఘాల పోరాట వేదిక బస్సు యాత్ర
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో పేదలకు పంచేందుకు ప్రభుత్వ భూములు లేవని బీఆర్ఎస్ సర్కార్ బుకాయిస్తే.. అధికార పార్టీ నేతలు ఆక్రమించుకున్న భూములు లెక్కలు బయటకు తీస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో సీపీఐ(ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో 28 రోజులుగా సుమారు 500 పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. ఈ భూపోరాట కేంద్రాన్ని శుక్రవారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్రపాటి రమేష్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు సోమన్న సందర్శించారు.

వివరాలు మెయిన్‌లో..

నవతెలంగాణ
నిజామాబాద్
2
శనివారం 17 జూన్ 2023

రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించిన విద్యార్థిని

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్‌లోగల దొండి జుగ్గే రమ్య నీట్ పీజీ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 91వ ర్యాంకు సాధించింది. పెర్కిట్‌కు చెందిన జుగ్గే రాజ్ కుమార్, లక్ష్మీ దంపతుల కుమార్తె అయిన రమ్య ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో చదివింది. ఉస్మానియా కళాశాలలో ఎంబిబిఎస్ చదువుకుంది. పీజీ విద్యను అభ్యసించడంకోసం నీట్ పీజీ పరీక్ష రాయగా రాష్ట్రస్థాయిలో 91వ ర్యాంకు సాధించి పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రమ్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పీజీ ఫలితాలలో 91వ ర్యాంకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఎండి విద్యను అభ్యసిస్తానని పేర్కొంది.



ఇంటర్ సప్లిమెంటరీకి 418 గైర్హాజరు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ అర్థశాస్త్రం, భౌతిక శాస్త్రం ఉదయం మొదటి సంవత్సరం, మధ్యాహ్నం రెండవ సంవత్సరం పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఉదయం 5,219మంది విద్యార్థులకు గాను 388 మంది గైర్హాజరు కాగా 4,831 మంది హాజరయ్యారు. జనరల్ విద్యార్థులు 4,659 మందికిగాను 4,301 మంది హాజరుకాగా 358 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ 560మందికి గాను 530 మంది హాజరుకాగా 30 మంది గైర్హాజరయ్యారు. బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధుమలాంచ జూనియర్ కళాశాల, విజయసాయి జూనియర్ కళాశాల, విజేత జూనియర్ కళాశాల, విద్యా వికాస్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తనిఖీ చేశారు. ఫ్లైయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు 30పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 14 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

కేసీఆర్ పాలనలో పట్టణాలకు మహర్దశ

- ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి
- నిజామాబాద్ అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి
- వెయ్యికోట్లతో నిజామాబాద్ పట్టణంలో అభివృద్ధి పనులు
- పట్టణ ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ బిగాల

నవతెలంగాణ-ఆర్మూర్/మోపాల్

సమైక్య రాష్ట్రంలో పట్టణానికి దుర్దశ పట్టగా కేసీఆర్ సుపరిపాలనలో మహర్దశ పట్టిందని పీయూసీ చైర్మన్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్దిఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన పట్టణ ప్రగతి దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తొమ్మిదేళ్లగా అభివృద్ధితో పురోగమిస్తూ ఆర్మూర్ పట్టణ రూపురేఖలే మారిపోయాయన్నారు. పట్టణంలో విశాలమైన రోడ్లు, అధునాతన డ్రైనేజీలతో ప్రజల కష్టాలకు చెక్ పెట్టామన్నారు. మిషన్ భగీరథ ద్వారా పరిశుభ్రమైన మంచినీటి సరఫరా జరుగుతోందన్నారు. ఎల్ఈడీ లైట్ల కాంతిలో పట్టణంలో రహదారులు తలతళలాడుతున్నాయని తెలిపారు.బైపాస్ రోడ్లు ఆర్మూర్ మెడలో మణిహారాలుగా మెరుస్తున్నాయని, రోడ్లపై గుంతలు, బొందలు, గోతులు లేవని, పచ్చదనంతో పట్టణం కళకళలాడుతోందని అన్నారు. పెర్కిట్ లో డంప్ యార్డులు ఏర్పాటు చేశామని, చనిపోయిన వారిని గౌరవంగా సాగనంపేందుకు వైకుంఠ దామాలు నిర్మించామని, రూ.7.20 కోట్లతో పరిశుభ్రమైన వెజ్-నాన్ వెజ్- ఫ్రూట్, ఫ్లవర్ మార్కెట్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్రీడా ప్రాంగణాలు నిర్మించామని, ఆర్మూర్ అర్బన్ పార్క్, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. అవసరమైనన్ని పబ్లిక్ టాయిలెట్లు నిర్మించామని, వంగిన స్తంభాలు, తుప్పు పట్టిన స్తంభాలు, రోడ్డు మధ్యలోని స్తంభాలు, ఫుట్ పాత్ లపై ఉండే ట్రాన్స్ ఫారాలను సురక్షిత ప్రాంతాలకు మార్చామని తెలిపారు. ఇండ్లపై వేలాడే వైర్లను సరిచేసామని, పాడుబడ్డ బావుల పూడ్చివేత, శిథిలావస్థకు చేరిన ఇండ్ల కూల్చివేత కార్యక్రమాన్ని పూర్తి చేశామని అన్నారు. నర్సరీలను ఏర్పాటు చేశామని, ప్రతీ ఇంటికి తడి, పొడి చెత్త వేయడానికి బుట్టలు పంపిణీ చేశాని, చెత్త సేకరణకు అవసరమైనన్ని వాహనాలు సమకూర్చామని అన్నారు. సిద్దులగుట్టకు ఘాట్ రోడ్డు వేయడం వల్ల ఆర్మూర్‌కు పర్యాటక కళ వచ్చిందని తెలిపారు. పట్టణంలో డివైడర్లు నిర్మించి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశామని, రూ.18కోట్లతో పట్టణ ప్రగతి చేపట్టామని తెలిపారు. మంత్రి కేటీఆర్ గారు ఆర్మూర్ ప్రగతికి వంద కోట్ల రూపాయలు ఇచ్చారు అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. గృహలక్ష్మీ ద్వారా ఇండ్ల నిర్మాణానికి రూ.3లక్షల చొప్పున ఇస్తామని, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని ఆయన వెల్లడించారు. 15 కుల వృత్తులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక చేయూతనందించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా బీజేపీ నేతలు చదువురాని సన్నాసులని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో పట్టణ అభివృద్ధి నిల్ శూన్యమన్నారు. అభివృద్ధి పరుగులు పెట్టాలంటే మళ్లీ రావాలి కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. తాను 60వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుస్తానని జీవన్ రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పండిత్ వినితాపవన్, వైస్ చైర్మన్ మున్నబాయి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోల సుధాకర్, సంజయ్ సింగ్ బబ్లూ, మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీలు అనంతరం మానవహారం నిర్వహించారు.

మోపాల్: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలతో మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ పురపాలక పట్టణాభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, జనాభాకు అనుగుణంగా పట్టణాల అభివృద్ధి చేస్తున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల గణేష్‌గుప్త అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మండలంలోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో పట్టణ ప్రగతిలో శుక్రవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ నగరంపై ప్రత్యేక దృష్టి సారించారని, నిజామాబాద్ నగరానికి వెయ్యికోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిది సంవత్సరాల్లో నిజామాబాద్ నగరాన్ని సుందరంగా మార్చామని, 20 కిలోమీటర్ల మేర సెంటర్ మీడియన్‌లు ఏర్పాటు చేసి మొక్కలని పెట్టడం జరిగిందని తెలిపారు. మనిషి చనిపోయిన తరువాత గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆధునిక సదుపాయాలతో వైకుంఠ ధామలు నిర్మిస్తున్నామని అన్నారు. నిజామాబాద్ ప్రజలకు కూరగాయలు, మాంసం ఒకే చోట దొరికేలా సమీకృత మార్కెట్లు నిర్మిస్తున్నామని, మిషన్ భగీరథ ద్వారా నగరంలో ప్రతి ఇంటికి మంచినీరు ఇస్తున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను పూర్తి చేశామని అన్నారు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని, ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించి నగర ప్రజలకు ట్రాఫిక్ వెతల నుండి విముక్తి కల్పించామని, 35 ఓపెన్ జిమ్‌లు, మూడు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామని, తెలిపారు. పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపదాచడానికి అవసరమైన వాహనాలు కొనుగోలు చేశామని చెప్పారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మహిళ కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ, జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, కమిషనర్ కు.చిత్ర మిశ్రా కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



మోపాల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త


ఆర్మూర్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

కల్తీ కల్లుకు బానిసై.. ఆత్మహత్యాయత్నం

గమనించి కాపాడిన వ్యక్తి

నవతెలంగాణ-నవీపేట్

కల్తీ కల్లుకు బానిసై కల్లు తాగినందుకు డబ్బులు లేకపోవడంతో మనస్తాపం చెంది గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించిన సంఘటన బాసర గోదావరి వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. నిజామాబాద్‌జిల్లాకేంద్రంలోని దుబ్బా గల్లీలో ఉంటున్న రాజేష్ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కల్తీ కల్లుకు బానిసై డబ్బులు లేకపోవడంతో రక్తదానం చేసి డబ్బులు తీసుకుని కల్తీ కల్లు తాగేవాడు. డబ్బుల కోసం ఇంట్లో వేధిస్తూ ఉండడంతో డబ్బులు లేవని చెప్పడంతో మనస్థాపంతో గోదావరిలో దూకేందుకు ప్రయత్నిస్తుండగా బాసర టెంపుల్‌లో ప్లంబర్ గా పనిచేస్తున్న యంచ యువకుడు సిందే రాజు ఆయన్ను కాపాడి యంచ గ్రామానికి తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపారు.. యువకుడి తల్లిదండ్రులు మండల కేంద్రంలోని తడగం గ్రామానికి చెందిన ఐలాపురం గంగాధర్, రుక్మిణిలు గత కొంతకాలంగా నిజామాబాదులో నివసిస్తున్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడు మృతి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై లింబాద్రి వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని నక్కలగుట్ట గ్రామానికి చెందిన బొమ్మన కిరణ్ పని నిమిత్తం నిజామాబాద్‌కు వచ్చారు. పని ముగించుకుని స్వగ్రామానికి బయలుదేరేందుకు నగరంలో హనుమకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కారు. అనంతరం కంఠేశ్వర్ బైపాస్ వద్దకు రాగానే కిరణ్ తాను కూర్చున్న సీటులోనే కుప్పకూలిపోయారు. అంతలోనే టికెట్ కోసం వచ్చిన కండక్టర్ కిరణ్‌ను టికెట్ కోసం లేపగా చనిపోయి ఉన్నట్లు గుర్తించారు. దీంతో డయల్ 100కు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న రూరల్ పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మార్చురీకి తరలించారు ఆర్టీసీ కండక్టర్ భీష్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కిరణ్ జేబులో ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా కోరుట్లకు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు రూరల్ టౌన్ ఎస్ఐ లింబాద్రి తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పుతావని ఆయన పేర్కొన్నారు మృతుడు గుండెపోటుతో మృతి చెందాడా.. వడ దెబ్బతో మృతి చెందాడా.. ఇంకా ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా.. అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు

వీసీ,ఈసీల మధ్య యూనివర్సిటీ విద్యార్థులు ఎందుకు బలవ్వాలి?

ప్రభుత్వం జోక్యం చేసుకొని టీయూను ప్రక్షాళన చేయాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, పాలకమండలిల మధ్య యూనివర్సిటీ విద్యార్థులు ఎందుకు బలవ్వాలని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని యూనివర్సిటీని ప్రక్షాళన చేయాలని ఎస్ ఎఫ్ ఐ డిమాండ్ చేసింది.భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీలో వివాదాస్పందంగా ఉన్న వ్యక్తులను రిజిస్ట్రార్‌గా నియమించడం వల్ల మళ్ళీ గందరగోళ వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీనివల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మెస్‌బంద్ అవ్వడంతో విద్యార్థులు రోడ్డు ఎక్కాల్సి వచ్చిందని తెలిపారు. ఇదే కాకుండా ఇంటింటికి తిరుగుతూ అన్నం కోసం బిక్షాటన చేసే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రొఫెసర్ల రాజకీయాలు పక్కనపెట్టి విద్యార్థులకు చదువులు చెప్పే రకంగా ప్రభుత్వమే జోక్యం చేసుకొని బాసర ట్రిబుల్ ఐటీ తరహాలో ఇంచార్జ్ వీసీని నియమించి ఆరోపణలపై చట్టపరంగా కమిటీ వేసి విచారణ జరిపించి చర్యలు తీసుకునేలా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈసీ పాలకమండలి ద్వారానే ఈ గందరగోళ వాతావరం ఏర్పడుతుందనేది చర్చనీయాంశంగా మారిందని అన్నారు. నవీన్ మిట్టల్, వైస్ ఛాన్సలర్ రూసా నిధులు కొన్ని కోట్లు దుర్వినియోగం చేసేందుకే తమకు అనుకూలంగా ఉన్న రిజిస్ట్రార్‌ను నెగ్గించు కోవాలనే మొండి పట్టులో విద్యార్థులకు సెలవులు ఇవ్వడం, జీతాలు ఆపి మేస్ బంద్ అయ్యేవిధంగా విద్యార్థులు రోడ్డు ఎక్కేందుకు కారకులయ్యారని ఆరోపించారు. అందుకే ఈ భాగోతానికి తెర లేపారని చర్చ జరుగుతున్నదని పేర్కొన్నారు. తక్షణమే విద్యార్థులకు హెల్త్ సెంటర్ ఓపెన్ చేసి హెల్త్ సెంటర్లో కావాల్సిన మెడిసిన్‌ని అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. వీధిలైట్లు, గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్‌ల వద్ద లైట్లు ఏర్పాటుచేయాలని తెలిపారు. అవసరాలకోసం విద్యార్థులు డిచ్‌పల్లి మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని, క్యాంపస్‌లో క్యాంటీన్, అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎటువంటి వివాదం లేని వ్యక్తిని రిజిస్ట్రార్‌గా నియమించడం కోసం ప్రభుత్వమే చొరవ తీసుకొని యూనివర్సిటీ ప్రశాంతంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేకుంటే విద్యార్థులతో సెక్రెటేరియట్ రావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు అధ్యక్ష, కార్యదర్శులు సంధ్య, ప్రసాద్, దినేష్, శత్రు, సాయిప్రసాద్ పాల్గొన్నారు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలోని మునిపల్లి గ్రామనికి చెందిన గొర్రకంటి గంగాధర్‌కు రూ.23,500 చెక్కు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సభ్యులు ముస్కు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సభ్యులు అనంత్ రెడ్డి, మునిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు రాజారెడ్డి, చింతలపల్లి గోపి, నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాడండి

- ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్ఎస్‌యూఐలో చేరి విద్యారంగ సమస్యలపై పోరాటం చేయాలని విద్యార్థులకు ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం ఎన్.ఎస్.యు.ఐ(ఎన్ ఎస్ యు ఐ) కాలేజీ, పట్టణ, మండల, అసెంబ్లీ కమిటీలను నియమించడానికి రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నిజామాబాద్ జిల్లాకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు, కాలేజీ పట్టణ, మండల అసెంబ్లీ కమిటీ సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తూ విద్యార్థుల నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఎన్ఎస్‌యూఐలో భాగస్వాముల కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాయి, కన్నా, ఇమ్రాన్, సాయి, మనీ, బబ్లు, చిన్న, గోపి తదితరులు పాల్గొన్నారు.

హరితహారం నిర్వహణలో ఉత్తమ నగర అవార్డు అందుకున్న మేయర్, కమిషనర్


అవార్డు అందుకుంటున్న మేయర్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రా

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని శిల్ప కళ వేదికలో నిర్వహించిన అర్బన్ డే కార్యక్రమంలో లక్షకు పైగా జనాభా కలిగిన హరితహారం నిర్వహణలో ఉత్తమ నగరంగా నిజామాబాద్ నగరానికి మున్సిపల్ శాఖ మాత్యులు కేటీర్ అవార్డు అందజేశారు. నగర మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నిజామాబాద్ ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ చిత్ర మిశ్రా అవార్డును శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని నగర ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త ప్రత్యేక శ్రద్ధతో ప్రణాళిక బద్ధంగా పర్యవేక్షించి నాగరాన్ని సుందరీకరణ చేస్తూ ప్రజలకు అద్భుతమైన వాతావరణం అందించాలని చేసిన కృషికి దక్కిన ఫలితంగా ఈ అవార్డు అందుకోవటం చాలా ఆనందంగా ఉందని అన్నారు .ఈ సందర్భంగా మేయర్ ఎమ్మెల్యే గణేష్ గుప్త కి, మున్సిపల్ కార్పొరేటర్లకు, ఆదికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్ష ఫలితాలు

రీవెరిఫికేషన్ చేసుకునే అవకాశం

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఏప్రిల్, మే 2023 ఫలితాలను విడుదల చేశారని, తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా ఎస్ఎస్‌సిలో 6వ స్థానం, ఇంటర్మీడియట్‌లో 9వ స్థానం వచ్చిందని జిల్లా విద్యాశాఖాదికారి ఎన్.వి. దుర్గా ప్రసాద్, ఉమ్మడి జిల్లా కొ-ఆర్డినేటర్ తుల రవీందర్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్ఎస్‌సిలో 1477 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 1145 మంది ఉత్తీర్ణులయ్యారని, ఇంటర్మీడియట్‌లో 1634 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 915మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ ఫలితాలను ఓపెన్ స్కూల్ వెబ్ సైట్ %షుష్.వశ్రీఖఅస్రుఖఅఖశీజావఅం్రష్రశీశీశ్రీ.శీతీస్రలో పొందాలని పేర్కొన్నారు. ఆన్సర్ స్క్రిప్ట్ రీకౌంటింగ్ ఇంటర్ వారికి రూ. 400, పదవ తరగతి వారికి రూ.350, రీవెరిఫికేషన్‌తోపాటు ఫొటో కాపీ ఇంటర్, పదవ తరగతి వారికి రూ. 1200 ఈనెల 24 నుండి జూలై 04 వరకు ఫీజును టిఎస్ ఆన్ లైన్, ఏపీ ఆన్ లైన్, మీసేవ సెంటర్ లలో చెల్లించాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే 8008403518 నెంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు.

బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో మూడో తరగతి నుండి 10వ తరగతి వరకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా ఎస్సి, ఎస్టీ, బీసీ, ఓసి విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని వసతి గృహ సంక్షేమాధికారి రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థుల తల్లిదండ్రులు తమ వెంట కులం, ఆదాయం, బోనఫైడ్, ఆధార్ కార్డ్ జిరాక్స్, నాలుగు ఫోటోలను తీసుకురావాలని కోరారు. పూర్తి వివరాలకు వసతి గృహసంక్షేమాధికారి ఫోన్ నంబర్ 9951507473 కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి అభినందన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన మండలంలోని చౌట్ పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డికి వ్యాపారులు అభినందనలు తెలిపారు. శుక్రవారం మల్లికార్జున్ రెడ్డిని కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుల నియామకమైనందుకు అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. సత్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అన్నం గణపతి రాం, రమణయ్య రమేష్, చింత ప్రవీణ్, చంద్రశేఖర్, ఆర్ గంగాధర్, సుంకేట శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను అప్రమత్తం చేసినందుకు ధన్యవాదాలు

- ఎంపీపీ పస్కా నర్సయ్య

నవతెలంగాణ-ఆర్మూర్

రైతుల వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు జరిగేలా అధికారులను అప్రమత్తం చేసినందుకు ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఎంపిపి పస్క నర్సయ్య అన్నారు. మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలోని పిప్రి గ్రామంలో 23గొర్ల యూనిట్ రెండవ విడతలో ఇప్పించినందుకు, మండలంలో అధిక వర్షాలకు పాడైన రోడ్లు ను మరమ్మత్తులు చేయించినందుకు, మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్మూర్, ఆలూరు మండలాల తహసీల్దార్లకు బిసి లోనుకు అవసరమైన కులం, ఆదాయం, సర్టిఫికెట్ జరిచేయడంలో చొరవ చూపి తొందరగా మంజూరు చేయాలని కోరారు. దేగాం ప్రభుత్వ దవాఖాన సిబ్బంది కష్టపడి ఎన్‌క్యూఎఎస్‌కు సెలెక్ట్ అయ్యేలా కృషి చేసిన వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. దశాబ్ది ఉత్సవాల ల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొని విజయవంతం చేయాలని సమావేశంలో జడ్పిటిసి మెట్టు సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీలు, ఎం సి గంగారెడ్డి, హన్మాండ్లు, మహేందర్, సురేష్, ముక్తర్, రాజ్ కుమార్, బాల్ నర్సయ్య, నందిపేట లావణ్య, రాటం శిరీష, అధికారులు పాల్గొన్నారు..


మాట్లాడుతున్న ఎంపీపీ పస్కా నర్సయ్య

ఉపాకేసులను రద్దుచేయాలి

(సీపీఐఎంఎల్) ప్రజాపంథా

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజా సంఘాల నాయకులు 152 మందిపై ఉపా చట్టం కింద పెట్టిన కేసులను వెంటే రద్దు చేయాలని (సీపీఐ ఎమ్ ఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ప్రభాకర్ డిమాండ్. చేశారు.పట్టణంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకులపై అక్రమ కేసులు పెడుతోందన్నారు. కారేగాం లాంటి కేసులనుబనాయించి రాజద్రోహం నేరం కింద ఉపా లాంటి చట్టాలను ప్రయోగించి మేధావులను, రచయితలను, జర్నలిస్టులను, సంవత్సరాల తరబడి జైల్లో ఉంచుతున్నారని, హత్యలు సైతం చేయిస్తున్నారని అన్నారు. ఇలాంటి నిర్బంధాలను కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అనేక సందర్భాల్లో ప్రకటించారపా తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు 19న ఉపా చట్టం కింద కేసులో ప్రముఖ మేధావి విద్యావేత్త ప్రొఫెసర్ హర గోపాల్ ఉండడం తెలియదా.. ?అని ప్రశ్నించారు. హరగోపాల్‌తో అనేక రాష్ట్రాల్లో, అనేక సంస్థల్లో చివరికి పోలీసు సర్వీస్ శిక్షణ సంస్థల్లో సైతం సమాజ విశ్లేషణ చెప్పించుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. . అంతేకాక ప్రభుత్వాలు సైతం తన సలహాలు కోరిన సందర్భాలు లేకపోలేదనే విషయాన్ని గమనించాలన్నారు. నిష్పక్షపాతిగా పేరున్న హరగోపాలను కుట్ర కేసులో పెట్టడం అన్యాయమని తెలిపారు. వీరితోపాటు హైకోర్టు అడ్వకేట్ రఘునందన్,,, నిజాంబాద్ జిల్లా సీఎల్‌సీ నాయకులు అడ్వకేట్ ఏ. రవీందర్, పీఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య, అరుణోదయ నాయకురాలు విమల, వీరితోపాటు 152 మందిపై కుట్ర కేసు బనాయించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 152 మందిలో తెలంగాణ సాధన ఉద్యమంలో అనేక సందర్భాల్లో పోలీసు నిర్బంధాలను ఎదుర్కొని నిలబడ్డ వారే తప్ప ఆ పోరాటానికి భుజం భుజం కలిపారే తప్ప వ్యతిరేకించిన వారు ఎవరూ లేరని అన్నారు. ఈ నల్ల చట్టాలని నిర్బంధ చట్టాలను వ్యతిరేకిస్తున్నామని చెబుతూనే ఈ రాష్ట్రంలో ఉన్న వారిపై కుట్రకేసులు పెట్టడం అన్యాయమని తెలిపారు. కేసును వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా నాయకులు రామకృష్ణ ఎం.ముత్తెన్న మల్లేష్ డివిజన్ కార్యదర్శి బి.దేవారం నాయకులు బాబాన్న సబ్ డివిజన్ కార్యదర్శి బి.కిషన్ నాయకులు శేఖర్ రాజన్న ఠాకూర్ నరేందర్ పద్మక్క అనిల్ అశోక్ పెద్దన్న నజీర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు యోగా వాక్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సన్నాహక కార్యక్రమాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర - నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈనెల 17న ఉదయం 6గంటలకు యోగా వాక్ కార్యక్రమం నిర్వహించబడుతుందని నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గాంధీ చౌక్‌లో ప్రారంభమై కలెక్టర్ గ్రౌండ్‌లో ముగుస్తుందని పేర్కొన్నారు. మార్గమధ్యంలో యోగా సాధకులు యోగాసనాలు ప్రదర్శనలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో యోగా సాధకులు, యువతీ యువకులు, పిల్లలు, పెద్దలు పాల్గొనాలని తెలిపారు.

సర్టిఫికేట్ల వెరిఫికేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్


తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూటుమెంటు బోర్డు నిర్వహిస్తున్న సర్టిఫికేషన్ వెరిఫికేషన్ ప్రక్రియ అదనపు డి.సి.పి (ఏఆర్) గిరిరాజు ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించారు. మూడవ రోజు 650 మంది అభ్యర్థులనుగాను 562 మంది హాజరయ్యారు. వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా పరిపాలన అధికారి బి. శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్లు, సి.పి.ఓ కార్యాలయం సిబ్బంది, రిజర్వు విభాగం సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో కారు జోరును ఎవ్వరు ఆపలేరు

- కాంగ్రెస్, బీజేపీ నాయకులు అభివృద్ధి నిరోధకులు
- వారు గ్రామాలకొస్తే నిలదీయండి
- నమస్తే నవనాథపురంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నవతెలంగాణ-నందిపేట్

ఆర్మూర్‌లో కారు జోరును ఎవ్వరు ఆపలేరని, ఆర్మూర్ అంటేనే అభివృద్ధి రథమని, సబ్బండవర్గాల సంక్షేమ పథం అని పీయూసీ ఛైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం "నమస్తే నవనాథపురం" కార్యక్రమంలో భాగంగా నందిపేట్ మండలం వన్నెల్ కే గ్రామములో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. జీవన్ రెడ్డికి ప్రజలు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో గ్రామస్తులు, పలు కుల, ప్రజా సంఘాల పెద్దలు జీవన్ రెడ్డిని సత్కరించారు. ఎమ్మెల్యే గ్రామమంతా కలియ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ పేరు పేరునా పలకరిస్తూ ప్రజల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. వివిధ కుల సంఘాల భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ... వన్నెల్ కే గ్రామంలో డ్రైనేజీలు, రోడ్లు, పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరుచేసినట్టు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీల అభివృద్ధికి వ్యతిరేకమన్నారు. ప్రజల కోసం ఏం చేశారో.. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీలు రాక్షస పార్టీలు, ఆ పార్టీల నేతలకు ఎందుకింత కడుపునొప్పి అని విపక్షాల కండ్లు విషం చిమ్మితున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ వారు గ్రామాలకొస్తే ఎందుకొచ్చారంటూ నిలదీయండి ఊరి పొలిమేరలు దాటే వరకు తరిమి కొట్టాలని జీవన్ రెడ్డి అన్నారు. కార్యక్రమములో జడ్పిటిసి ఎర్రం యమునా ముత్యం, ఎంపిపి వాకిడి సంతోష్ రెడ్డి, వైస్ ఎంపిపి దేవేందర్,గ్రామ సర్పంచ్ కాటిపల్లి లలిత,ఉప సర్పంచ్ కృష్ణా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్,పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఉత్తమ గ్రామ పంచాయతీగా సదాశివనగర్ ఎంపిక

నవతెలంగాణ-సదాశివనగర్



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో సదాశివనగర్ గ్రామ పంచాయతీ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక అయినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సదాశివనగర్ ఎ.పి.ఎం రాజిరెడ్డి మాట్లాడుతూ.. సదాశివనగర్ ప్రత్యేక అధికారిగా ఉన్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. ఈ నెల 19న రవీంద్రభారతిలో ఉత్తమ అవార్డు అందిస్తారని తెలిపారు.

పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని, విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలలకు, ప్రభుత్వం ఉచితంగా విద్యార్థులకు అందజేస్తున్న పాఠ్యపుస్తకాలను, ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజులు, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, చందు, షకీల్, శ్రీహరి, సీఆర్‌పీలు మహమ్మద్, సురేఖ, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.




పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

అంగన్వాడీ గుడ్లపై ముద్ర

నవతెలంగాణ-రాజంపేట్

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు ఆరోగ్య రీత్యా ఎంతో ఉపయోగపడే గుడ్డు పక్కదారి పట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం నూతన పద్ధతిని అవలంబిస్తోంది. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ప్రతి గుడ్డుపై అంగన్వాడీ కోడిగుడ్డు అనే ముద్ర వేస్తున్నారు. నెలలో పది రోజులకు ఒకసారి పంపిణీ చేసే గుడ్డుపై ప్రత్యేక రంగులతో కూడిన ముద్ర వేస్తున్నారు. మొదటి విడత నీలి, రెండో విడత ఎరుపు, మూడో విడత ఆకుపచ్చ రంగు ఉంటుంది. గుడ్డు కుళ్లిపోతే సదరు గుత్తేదారే బాధ్యత వహించాల్సి వస్తుంది. ఈ విధానం ప్రారంభించడంతో గుడ్డు దుర్వినియోగం అనేది అరికడుతున్నామని దోమకొండ ప్రాజెక్ట్ సూపర్వైజర్ అనసూయ పేర్కొన్నారు.



కోడిగుడ్లపై ముద్ర

ఎమ్మెల్యే చొరవతో ఎల్లారెడ్డి అభివృద్ధి

- మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎమ్మెల్యే చొరవతో ఎల్లారెడ్డి అభివృద్ధి చేపడుతున్నట్టు మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ ప్రగతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ముత్యపు రాఘవులు ఫంక్షన్‌హాల్‌లో పట్టణ ప్రగతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి పట్టణం సీఎం కేసీఆర్, పురపాలక మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ కృషితో ఎల్లారెడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలో గత నాలుగు సంవత్సరాల కాలంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు బాగు చేశామని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో డివైడర్, సెంటర్ లైటింగ్ వంటి అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే సురేందర్ చొరవతో అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధికి రూ.130 కోట్ల 16 లక్షల ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు తెలిపారు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాల సైతం లెక్కచేయకుండా పనిచేశారని, వారి సేవలు మరువలేమని అన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి, ప్రశంసాపత్రాలను అందజేశారు. పట్టణంలోని మహిళ సంఘాల రుణాల కోసం ఎస్‌బీఐ శాఖ వారు రెండు కోట్ల 34 లక్షల చెక్కులను పురపాలక శాఖ వారికి అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీను నాయక్, డీఎస్పీ శ్రీనివాస్‌లు, ఎంపీపీ మాధవి బాలరాజ్‌గౌడ్, జడ్పీటీసీ ఉష గౌడ్, మున్సిపల్ కమిషనర్ జీవన్, మేనేజర్ వాసంతి, కౌన్సిలర్‌లు నీలకంఠం, అల్లం శ్రీను, సాయిలు, బాలమని, కోఆప్షన్ మెంబర్‌లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

రసీదులు తప్పకుండా తీసుకోవాలి

- విత్తన దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు



విత్తన దుకాణాలను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మద్నూర్

రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, మందులు, విత్తనాలకు రసీదులు తప్పకుండా తీసుకోవాలని టాస్క్‌ఫోర్స్ అధికారులు సూచించారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి ఆకస్మిక తనిఖీలను చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా విత్తన డీలర్లు విత్తనాలను ఎక్కడి నుంచి తెచ్చారు ?, ఏయే కంపెనీ విత్తనాలు తెచ్చారనేది డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో బాన్సువాడ ఏడీఏ వినయకుమార్ విత్తన డీలర్లకు పలు సూచనలు తెలియజేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ కాపీ, స్టాక్ బోర్డ్, బిల్ బుక్, పీసీలు తప్పకుండా ఉండాలని తెలియజేశారు. అలాగే రైతులకు ఏదీ అమ్మినా రసీదు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనాలని, బయట రాష్ట్రం విత్తనాలు కొనవద్దని సూచించారు. టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో బాన్సువాడ ఏవో సుధాకర్, మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

- నెహ్రూనగర్‌లో ఇంటింటా కాంగ్రెస్
- పాల్గొన్న మాజీ మంత్రి

నవతెలంగాణ-ఎడపల్లి

నెహ్రూనగర్‌లో ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి సీఎం కేసీఆర్ రైతుల రుణమాఫీ, నిరుద్యోగ జీవనభృతి, ఉచిత కరెంటు వంటి పలు పథకాల అమలులో పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రకాల హామీలు నెరవేరుస్తామని చెప్పి 9 ఏండ్లయినా హామీలన్నీ నీటి మూటలయ్యాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కర్నాటక రాష్ట్రంలో మాదిరిగా అన్ని పథకాలను అమలు చేస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహించ తలపెట్టిన గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రతి పల్లెపల్లెకూ తీసుకెళ్లి ప్రభుత్వ తీరును ఎండగట్టే కార్యాచరణలో భాగంగా నేడు మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో పర్యటించినట్టు తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు ద్వారా రైతుల దగ్గర ధాన్యాన్ని కొని మిల్లులకు తరలించి నెలలు గడుస్తున్నా, వరి నాట్లు వేసే తరుణం ప్రారంభమైన ఇప్పటివరకు రైతుల దగ్గర కొన్న ధాన్యం డబ్బులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, చదువుకున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రతినెలా వెయ్యి రూపాయలు, ఆసరా, ఒంటరి మహిళలకు రూ.2516 పెన్షన్లు, చదువుకున్న ఆడబిడ్డలకు స్కూటీలను ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, నాయకులు తాహెర్‌బిన్ హందాన్, మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు గైని పోచయ్య, సలీం, ఈరంటీ లింగం, ఖాజా, ఫరస్, నీరడి రవికుమార్ తదితరులున్నారు.



మాజీ మంత్రికి సన్మానం

ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ



పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పెద్దఎడ్గి జీపీ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎం భీమ్‌రావ్ రాథోడ్ ఆధ్వర్యంలో సర్పంచ్ అస్పత్ వార్ వినోద్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన 2023-24 సంవత్సరం పాఠ్యపుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో పంపిణీ చేయటంతో మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వినోద్, హెచ్‌ఎం భీమ్‌రావ్ రాథోడ్, ఉపాధ్యాయులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో కార్మికులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

భవన నిర్మాణ, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌సీ హెల్త్ కేర్ కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ ప్రవీణ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు రాములు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) హెల్త్ కేర్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన నిర్మాణ రంగం కార్మికులకు 52 రకాల వైద్య పరీక్షలు ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు. కార్మిక సంక్షేమ శాఖ జారీ చేసిన లేబర్ కార్డు ఉన్నవారు పరీక్షలు చేయించుకునేందుకు అర్హులని తెలిపారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య పరీక్షలకు భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు కూలీ పని, తాపీ మేస్త్రీ, ఫ్లంబర్, టైల్స్, పాల్ సీలింగ్, ఎలక్ట్రీషన్, కార్పెంటర్, పేయింటర్స్, బ్రిక్స్ వర్కర్స్, గ్లాస్ వర్కర్స్ తదితర కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, భవన నిర్మాణాల సంఘం అధ్యక్షుడు రాములు, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, సీఎస్సీ జిల్లా ఇన్చార్జ్ ప్రవీణ్ నాయక్ వారి సిబ్బంది పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న వైద్యులు

నీల గ్రామంలో షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల గ్రామపంచాయతీ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ముగ్గురు లబ్ధిదారులకు షాదీ ముబారక్ మంజూరు కాగా వారికి చెక్కులను అందజేసినట్టు నాయకులు రాఘవేందర్ పేర్కొన్నారు. షాదీ ముబారక్ కళ్యాణలక్ష్మి చెక్కులకు సహకరించిన సీఎం కేసీఆర్, బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాఘవాచారి, గఫార్, లింగం, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న జిల్లా నాయకులు

నవతెలంగాణ-రెంజల్

ఎస్సీ వర్గీకరణ సాధనకై గ్రామస్థాయి నుంచి నూతన కమిటీలను ఎంపిక చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం రెంజల్ మండలం నీలా గ్రామంలో నూతన కమిటీనీ నియమించినట్టు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మీగారి భూమయ్య రెంజర్ మండల సీనియర్ నాయకులు బండారి పోశెట్టి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎంపిక చేసినట్టు వివరించారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా బండారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రాజేందర్ మాదిగ, కార్యదర్శిగా గంగాధర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బండారి మోహన్, కొత్తపేట శంకర్, కోశాధికారిగా బండారి సురేష్, సలహాదారులుగా బండారి వినోద్, బండారి రవిని ఎన్నుకున్నట్టు తెలిపారు.

నెహ్రూ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చేరికలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని నెహ్రూనగర్ అంగన్వాడీ కేంద్రంలో చదువుకొని ఐదు సంవత్సరాల పూర్తయిన, బాల బాలికలను అంగన్వాడీ ఉపాధ్యాయురాలు హేమమాలిని స్థానిక గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులను నమోదు (అడ్మిషన్) చేయించారు. ఇందులో భాగంగా ఈనెల 12న ప్రారంభమైన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో బాల బాలికలు ఉపాధ్యాయులు అడ్మిషన్ చేయించుకుంటున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న బాలబాలికల వయసు ఐదు సంవత్సరాలు దాటిన వారిని కూడా అంగన్వాడీ ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నమోదు చేయిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య బోధన ఉంటుందని నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాన్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు హేమమాలిని తదితరులున్నారు.



అడ్మిషన్స్ చేపడుతున్న దృశ్యం

వికలాంగులు రాయితీ బస్సు పాసులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రెంజల్

సదరం ధ్రువీకరణ పత్రాలు కలిగిన వికలాంగులు రాయితీ బస్సు పాసుల కోసం ఈ నెల 17న సాటాపూర్ ఎస్బీఐ బ్యాంకు ఆవరణలో రాయితీ బస్సు పాసుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సిబ్బంది సూచించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అర్హత కలిగిన వికలాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం ఈ కింది నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. వివరాలకు 9676747174 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- ఏడీఏ నూతన్ కుమార్



రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఏడీఏ నూతన్ కుమార్ అన్నారు. మండలంలోని ఎరువుల దుకాణాను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా స్టాక్ రికార్డులు, లైసెన్సు, సాక్ట్ నిల్వలను పరిశీలించారు. దుకాణదారులు ధరలబోర్డును రైతులకు కనపడేలా ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయశాఖ అనుమతి పొందిన ఎరువులను మాత్రమే విక్రయించాలన్నారు. రైతులకు బిల్లులు తప్పక ఇవ్వాలన్నారు. కాలం చెల్లిన మందులను గుంతలో వేసి పూడ్చిపెట్టాలన్నారు. కార్యక్రమంలో ఏవో నదిముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు డబ్బులు ఇవ్వాలి

- ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ధాన్యం కొనుగోలు డబ్బులు ఇవ్వాలని ఎల్లారెడ్డి తహసీల్దార్‌కు బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. వివిధ గ్రామాలకు సంబంధించిన రైతుల వడ్లు కొనుగోలు చేసి దాదాపు ఒకటిన్నర నెలలు గడుస్తున్నప్పటికీ ఇంకా వారికి డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడంతో రైతులు పెట్టుబడులకు ఇబ్బందులపాలై పట్టణాలకు వలసలు వెళ్తున్నారని అన్నారు. కావున వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వెంటనే వడ్లు కొనుగోలు చేసిన రైతులకు, పంట నష్టపోయిన రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు సతీష్, ప్రధానకార్యదర్శి రాజేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, విద్యాసాగర్, బీజేవైఎం మండల అధ్యక్షులు నరేష్ పీకే, పట్టణ అధ్యక్షులు శంకర్, మహిళా మోర్చా అధ్యక్షులు సుజాత, ఓబీసీ నాయకులు విజయ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన పర్వవ్వ కుటుంబానికి మంజూరైన రూ.30 వేల చెక్కును, అలాగే మండలంలోని దన్నూరు గ్రామానికి చెందిన హనుమంతు కుటుంబానికి రూ.15వేల చెక్కును బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, మద్నూర్ సర్పంచ్ సురేష్, దన్నూర్ సర్పంచ్ కుటుంబ సభ్యులు మారుతి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి ఆయా గ్రామాల లబ్ధిదారులకు చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు.

షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో 8 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు సర్పంచ్ వికార్‌పాషా పేర్కొన్నారు. షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సహకరించిన సీఎం కేసీఆర్, బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏ రమేష్, కురుమే సాయిలు, బీఆర్ఎస్ నాయకులు మజార్, మజ్జు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-వర్ని

మోస్రా మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసిన పార్టీ ప్రధాన కార్యకర్తలకు చందూర్ జడ్పీటీసీ, జడ్పీ ఫోరం అధ్యక్షులు అంబర్‌సింగ్ ఎన్రోలర్స్ సేవలను గుర్తించి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఎన్రోలర్‌ను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున పదమూడు మ ంది ఎన్రోలర్స్ కు రూ .65వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో వచ్చే ఎన్నికల్లో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మోస్రా మండలాధ్యక్షులు కొత్మికర్ లక్ష్మణ్, వైస్ ఎంపీపీ దశగౌడ్, హరి నారాయణ, విలేజ్ అధ్యక్షులు సాయిలు, ఇంతియాజ్, చింటు, శ్రీకాంత్, తోట రాజు, అశోక్, శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌రెడ్డి, షేక్ మౌలానా, నర్సారెడ్డి, లతీఫ్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

నాలేశ్వర్ లిఫ్ట్ ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ లిఫ్ట ఎన్నికలకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు ఎన్నికల అధికారి మురళి శుక్రవారం తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనున్నట్లు చెప్పారు. 20న స్క్రూటీని, 21న విత్ డ్రా, 26న ఎలక్షన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు 11 నామినేషన్లు వచ్చాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ద్యాగ సరీన్, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు, కార్యదర్శి ఖలేషా ఉన్నారు.



మామిడిపల్లిలో ఊరకందూర్ పండుగ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఊరకందూర్ పండుగ నిర్వహించారు. డప్పు చప్పులతో వెళ్లి వీధుల్లో జెండాలను పెట్టారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు మేడిదాల ప్రవీణ్ గౌడ్, నరేష్, సల్లరాజన్న, సవీన్, తూర్పు రాజన్న, కుల సంఘాల పెద్దలు ప్రసాద్, భాస్కర్, వందనం, రాజన్న, మైగౌడ్, ఖాదర్ సాజిద్, లీప్ తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేటుకు ధీటుగా డిజిటల్ క్లాసుల బోధన

- విద్యార్థులకు డిజిటల్ బోర్డుపై పాఠాలు బోధిస్తున్న తడపాకల్ ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-ఏర్గట్ల

రాష్ట్రప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు విద్యాబోధన అందించాలనే ఉద్దేశంతో వివిధ రకాలుగా విద్యాబోధన చేస్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌లు బోధించడానికి వీలుగా "డిజిటల్ బోర్డు (interactive fact panel board) అందిస్తుంది. ఈ కార్యక్రమం మొదటగా నిజామాబాద్ జిల్లాకు 150 డిజిటల్ బోర్డులను రాష్ట్రప్రభుత్వం అందించగా, ఇందులో మండలంలోని ఏర్గట్ల, తడపాకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 8, 9, 10 తరగతులకు ఒక్కో పాఠశాలకు 3 చొప్పున 6 డిజిటల్ బోర్డులు రావడంతో.. తడపాకల్ పాఠశాలలో శుక్రవారం తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ డిజిటల్ బోర్డుపై విద్యార్థులకు ఇలా విద్యాబోధన చేశారు. ఒక్కో డిజిటల్ బోర్డు సుమారు 3 లక్షల విలువ ఉంటుందని అంచనా. ఈ తరగతుల్లో భాగంగా డిజిటల్ బోర్డుపై బోధనకు పుస్తకాల్లో ఉన్న పాఠాలే కాక, టీశాట్‌లో వచ్చే పాఠాలు, యూట్యూబ్‌లో విద్యార్థులకు ఉపయోగపడే పాఠాలు కూడా దీనిపై బోధించడానికి వీలుందని ఆయన అన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో సృజనాత్మక పెరుగుతుందని, విద్యార్థుల బాగుకోసం కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇలాంటి వాటి వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలంటే భద్రత భావం పెరుగుతుందని, తద్వారా విద్యార్థుల సంఖ్య కూడా పాఠశాలల్లో పెరిగే అవకాశం ఉందని అన్నారు.


డిజిటల్‌లో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాత కలెక్టర్ గ్రౌండ్‌లో మున్సిపల్ పారిశుధ్య వాహనాల ర్యాలీని ప్రారంభించారు. నూతన మున్సిపల్ మంచి నీటి ట్యాంకర్లు, వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. (10 మంచి నీటి ట్యాంకర్లు 95 లక్షలు), (వైకుంఠ రథం 16 లక్షలు). నగర పాలక సంస్థ కార్యాలయంలో ముగ్గుల పోటీలను తిలకించారు. కార్యక్రమంలో నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మహిళ కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ చిత్ర మిశ్రా, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


వాహనాల ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

అడ్వాన్స్ పది సప్లమెంటరీలో 93 గైర్హాజరు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలలో థర్డ్ లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించగా పరీక్ష కు 468 మంది విద్యార్థులకు 375 మంది హాజరయ్యారు, 93 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డిఇఓ దుర్గా ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈవో రెండు పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్కార్డ్ ఏడు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షణ చేశారు.

విలీన గ్రామాలకు నిధులు మంజూరు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ నగరంలో విలీనమైన గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం నగర శివారులోని భూంరెడ్డి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నగరంలో కలిసిన రూరల్ నియోజకవర్గంలోని ఖానాపూర్, కాలూర్, ముబారక్ నగర్, గూపన్‌పల్లి, బోర్గాం, పాంగ్ర, సారంగాపూర్ గ్రామాల అభివృద్ధి కోసం మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తో మాట్లాడి 50 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయించానని తెలిపారు. ఇప్పటికే 26కోట్ల పనులకు సంబంధించిన టెండర్లు పూర్తయి పనులు సైతం ప్రారంభమయ్యా అని చెప్పారు. పులాంగ్ వాగుపై వంతెనల నిర్మాణం కోసం మరో 10 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. ఈ నిధులుసరిపోవడంలేద,ని మరిన్ని నిధులు కావాలని కోరడంతో కొత్తగా 15 కోట్ల పనులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపానని అనుమతులు సైతం వచ్చాయని తెలిపారు. త్వరలోనే ఈ పనులు సైతం ప్రారంభమవుతాయని అన్నారు. విలీన గ్రామాలను పట్టణానికి సమానంగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తయారు చేస్తానని భరోసా ఇచ్చారు. సమావేశంలో కార్పొరేటర్లు లలిత, శ్రీనివాస్ రెడ్డి,యమున నాయకులు సంతోష్, దేవేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమం ఉధృతం చేస్తాం

- టీయూ కాంట్రాక్ట్ అధ్యాపకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

న్యాయమైన కోర్కెలను తిర్చలని లేకుంటే, రాబోవు రోజుల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరితో కలిసి పేద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రభూత్వన్ని హెచ్చరించారు.శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు ఆర్ట్స్ కళాశాలలోని మినీ సెమినార్ హాల్లో భవిష్యత్తులో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ రెగ్యులరైజ్ కావడానికి ఎలాంటి ప్రయత్నం చేస్తే బాగుంటుందనే విషయంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వి దత్తహరి మాట్లాడుతూ ఎలాంటి ప్రయత్నం చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని, భవిష్యత్తులో ఉద్యమం ఉధృత రూపంలో దాల్చి సమస్యలను పరిష్కారం అయ్యేవరకు ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రులను కలిసి సాధిస్తామనే ఆశ భావంతో పోరాటం కొనసాగిస్త మన్నారు. ఎమ్మెల్యేలను కలుస్తామని, వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి బాసటగా నిలుస్తామని ముఖ్యమంత్రి కనికరించి రెగ్యులరైజ్ చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో 1335 మంది కి రెగ్యులర్ చేయడంతో ప్రభుత్వనీకి ఎటువంటి ఆర్థిక భారం ఉండదని, ఉన్నత విద్యను మెరుగుపరచడానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. వెంటనే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని రెగ్యులరైజ్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రెగ్యులర్ అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.సమావేశంలో డాక్టర్ దేవరాజు శ్రీనివాస్, డాక్టర్ జలంధర్, డాక్టర్ శరత్, డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ జి శ్రీనివాస్ ,డాక్టర్స్ జోష్న, డాక్టర్ శ్వేత, డాక్టర్ గంగాధర్, డాక్టర్ కిరణ్ రాథోడ్, గంగ కిషన్, డాక్టర్ సురేష్, తోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కాంట్రాక్ట్ పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సహాయం


ఆర్థికసాయం అందజేస్తున నాయకులు

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో ఎర్రగడ్డ రాము అనే యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందగా కుటుంబానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ నాయకులు ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి వారి రూ. 10వేల ఆర్థిక సహాయం శుక్రవారం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల ఉపాదక్షులు రవి యాదవ్, బామని మోహన్, పుప్పాల చిన్న, ఎస్ కే. ఆరిఫ్, రవి గౌడ్, చింత ప్రవీణ్ రెడ్డి, కౌల్పూర్ రాజశేకర్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు సన్మానాలు సరే సమస్యలు తీర్చేది ఎప్పుడు?

- గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉత్తమ గ్రామపంచాయతీల పేరుతో కార్మికుల్ని ఈనెల 15న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్మానించారు. కానీ గ్రామపంచాయతి కార్మికుల వేతనాలు పెంచి, సమస్యలు పరిష్కరిస్తామని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్, హరీష్ రావు భరోసా కల్పించలేదని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ కన్వీనర్ దాసు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సఫాయి కార్మికులు నిజమైన దేవుళ్ళు అని సెల్యూట్ చేశాడని, సంబరపడిన మాకు సమ్మె చేయడం తప్ప లేదని ఆయన తెలిపారు. దేశానికే దిక్సూచి, అధిక ఆదాయం గల రాష్ట్రం అంటూ ఉపన్యసించే రాష్ట్ర మంత్రులు రాష్ట్రంలో ఉన్న 50వేల పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచడానికి ఎందుకు మనసు రావడంలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో 12679 గ్రామపంచాయతీలో కార్మికులు అనేక రకాల విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచే విధంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుతెచ్చికార్మికుల జీవితాలను చిద్రంచేస్తుందని ఆయన అన్నారు. మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కార్మికులకు అండగా నిలిచి పని భద్రత కల్పించాలని, నిర్లక్ష్యం తగదని ఆయన అన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సఫాయి కార్మికుల జీవితాలను అర్థం చేసుకొని, వారి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని, లేకుంటే కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె అనివార్యమవుతుందని ఆయన తెలిపారు. పంచాయతీ కార్మికుల కృషి వల్లనే గ్రామాలు రోగాల బారిన పడకుండా, ప్రశాంతంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు. స్వచ్ఛ తెలంగాణలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, వెంటనే పర్మినెంట్ చేయాలని దాసు డిమాండ్ చేశారు. ఓట్ల కోసం పథకాలు ప్రవేశపెడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి సఫాయి కార్మికుల సమస్యలు కనిపించడం లేదా.. అని ప్రశ్నించారు. సమావేశంలో జక్రాన్ పల్లి మండల ప్రధాన కార్యదర్శి సొప్పరి గంగాధర్, రేణుక, సర్వర్ లక్ష్మి, రాజగంగు, నట్టగంగు, సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ప్రతి పేదవాడికి ఈ దేశ ఫలాలు అందించాలి

- హనుమకొండ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు

నవతెలంగాణ- ఆర్మూర్

ప్రతి పేదవాడికి ఈ దేశ ఫలాలు అందించాలని హన్మకొండ మాజీ శాసనసభ్యులు ధర్మారావు అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నియోజకవర్గ బిజెపి సీనియర్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పట్టణంలోని మెడికల్ భవన్ నందు శుక్రవారం నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ పెర్కిట్ పాలెపు రాజు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హన్మకొండ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు హాజరై మాట్లాడారు. సిద్ధాంత పరంగా ముందుకెళ్ళిన మొదటి తరం నాయకులలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ లాంటి నాయకుల ఆదర్శమైన జీవితం, అంత్యోదయ అనే సిద్ధాంతంతో ప్రతీ పేదవాడికి ఈ దేశ ఫలాలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. పాతవారికి ప్రాధాన్యత ఇస్తూనే కొత్తవారిని సైతం సైద్ధాంతిక భూమికలో భాగస్వాములను చేసుకుంటూ వెళ్తుందన్నారు. ప్రతి కార్యకర్త నిజాయితీతో, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేస్తుండాలని అన్నారు. ఈ 300 రోజుల సమయం చాలా కీలకమైందని కాబట్టి భేషజాలకు పోకుండా పార్టీని అధికారంలోకి తేవడమే ధ్యేయంగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లోక భూపతిరెడ్డి, బద్దం నారాయణ, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, ఆదిలాబాద్ ఇంచార్జ్ అల్జాపూర్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దోళ్ల గంగారెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పుప్పాల శివరాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, మాజీ ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్, జిల్లా కార్యదర్శి సురేందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, ఏర్గట్ల మండల ఇంచార్జ్ ద్యాగ ఉదయ్, బిజెపి పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు రోహిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- విద్యార్థుల ఆత్మహత్యలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, కర్క గణేష్ అన్నారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ట్రిపుల్ ఐటీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, సరైన విద్యా బోధన చేయాలని కొన్ని రోజులక్రితం విద్యార్థులు పోరాటం చేశారన్నారు. ఈసందర్భంలో రాష్ట్ర విద్య శాఖ మంత్రి, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీనివ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారని తెలిపారు. రెండు రోజుల క్రితం తమ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు ధర్నా చేస్తుంటే అక్కడున్న అధికారులు బెదిరించారని, అదే మనస్థాపంతో లిఖిత, దీపిక విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిస్సిగ్గుగా ఒక నియంతలాగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేధింపులకు తావు లేకుండా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్యు నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అశూర్, ఎల్. అనిల్, కళాశాల నాయకులు నాగేష్, సాయి, సాయి తేజ, వసీం, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యా అందుతుందని, గ్రామంలో బడీడు పిల్లలను తప్పనిసరిగా తల్లిదండ్రులు బడికి పంపాలని సర్పంచ్ సక్కరం అశోక్ అన్నారు. తెలంగాణ విద్యాశాఖ నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట శుక్రవారం మండలంలోని బషీరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి వెళ్లి బడిడు పిల్లల, చదువు మధ్యలో మానేసిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలను వివరించారు. ప్రాథమిక విద్య ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులను ఉన్నత పాఠశాలలో పైతరగతిలో చేర్పుకోవడానికి విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని తప్పనిసరిగా ప్రభుత్వం పాఠశాలలోనే చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందుతుందన్నారు. ఏడవ తరగతి పిల్లలకు అవగాహన కల్పించి 10మంది పిల్లలను 8వ తరగతిలో చేర్పుకున్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు రవీంద్ర, ధర్మేంధర్, శ్రీనివాస్, రమేష్ కుమార్, ఆనందం, పిఈటి గంగాధర్, సలీం, తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలల్లో సౌకర్యాలపై వివరిస్తున్న ఉపాధ్యాయులు

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి అని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ అధ్వర్యంలో ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖలీల్‌వాడి ప్రభుత్వ పాఠశాలలో సర్వే చేసి స్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం శ్రీనివాస్‌తో మాట్లాడారు. సందర్భంగా నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసుకొని దాదాపు 10 సంవత్సరాలు అయినా ప్రభుత్వ విద్యాసంస్థల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులకు అనేకమార్లు తెలిపినా ఫలితం మాత్రం శూన్యం అని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని పోరాటాలు నిర్వహించిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు- మన బడి కార్యక్రమం పేరుతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నాం అని విద్యార్థులను, ప్రజలను మోసం చేసే రకంగా ప్రకటనలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. తెలంగాణ శతాబ్ది ఉత్సవాలు చేస్తున్నారే తప్ప ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలనె చిత్తశుద్ధి లేదని అన్నారు. ఖలీల్ వాడి స్కూల్ లో హిందీ సబ్జెక్ట్ పోస్టు నాలుగు సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్న కనీసం విద్యావాలంటీర్లను కూడా నియమించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు గణేష్ రామ్, నరేష్,రమ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మాక్లూర్

నందిపేట్, మాక్లూర్ మండల విద్యుత్ వినియోగదారులకు శనివారం ఉదయం సిజిఆర్ఎఫ్(విద్యుత్ వినియోగ దారుల ఫోరమ్) మాక్లూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:30 నుండి ఒంటిగంట వరకు నిర్వహించడం జరుగుతుందనీ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ ఏం. అశోక్ తెలిపారు. వినియోగదారులకు సమస్యలు ఉంటె ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.